# ప్రయాణం

పోలాప్రగడ రాజ్యలక్ష్మి

ట్రైయిన్ విజయవాడ స్టేషన్‌లో ఆగడమే తడవుగా దిగేవాళ్ళు దిగుతున్నారు. ఎక్కేవారు మనుషుల్ని తోసుకుంటూ ఎక్కుతున్నారు. పేసింజరు ప్రయాణం పిల్లలతో వెళ్ళినప్పుడు సుఖంగా ఉంటుందని రఘురాం నమ్మకం. అందుకు తన పిల్లలు ఇద్దరితోనూ, భార్యామణి రమతోనూ బయలుదేరాడు.

ఎలాగో అలాగ పిల్లల్ని కూచోపెట్టగలిగారు. రమా రఘురాం మాత్రం అలా నించునే ఉన్నారు. ఇంకా, ఇంకా, జనం ఎక్కుతూనే ఉన్నారు. రమకి చూస్తూంటే విసుగ్గా ఉంది. పాసింజరు ప్రయాణం సుఖంగా ఉంటుందని తీసుకువచ్చారు. చూడండి అన్నట్లు చూసింది భర్త రఘురాం కేసి.

రఘురాంకి కూడా విసుగ్గానే ఉంది. "అర్థం పర్థం లేకుండా, ఊరికే జనం ప్రయాణం చేస్తూంటారు." అన్నాడు.

"బాగుందండీ వాళ్ళేం పనిమీద వెడుతున్నారో, మనలాగే చెల్లెలు పెళ్ళనో, సమ్మరు సెలవలకనో అయి ఉంటుంది" అంటూంటే గమ్మున తూలి రఘురాంమీద పడింది రమ. ఇంజన్ వచ్చి బండిని ఢీకొంది. భయపడకు, అన్నట్లు చూసాడు. ఇద్దరూ ముసిముసిగా నవ్వుకున్నారు.

ఇంతలోకి, కాళీగా ఉన్న బిందెలు గబగబా తెచ్చి కాళ్ళదగ్గర పెట్టారు. అటూ ఇటూ కాలు కదపను సందులేదు. కన్నుమూసి, తెరిచేలోపున పాల డాగులతో ఉన్న కాళీబిందెలు గలగల మంటూ చప్పుడు, గందరగోళంలో, ఇంజన్ కూసింది, బయలుదేరుతున్నా నర్రోయి అన్నట్లు.

ఇంతలోకి మైకులో ఎనౌన్స్‌మెంటు ఇస్తోంది ఒక లేడీ. ఆ గొంతునొక్కి వయ్యారాలుపోతూ చెపుతోంది. తనేదో గొప్ప దేవలోక సందేశం ఇస్తూన్నట్లు. ఈ హడావిడిలో బాబిగాడు 'నాన్నా దొడ్డికి' అన్నాడు. అమ్మా మంచినీళ్ళు అంది పాప.

'నీకు బుద్ధి ఉందా ?' అన్నట్లు కళ్ళు ఉరిమి చూసింది రమ. రఘురాం, పెళ్ళాంతోటీ పిల్లలతోటీ బయలుదేరడం నాది బుద్ధి తక్కువ అన్నాడు.

రమకి ఆ మాటలకి ఒళ్ళు మండింది.

"వెడుతూంట నా చెల్లెలు పెళ్ళికి, మేం లేకుండా మీరెందుకండీ" అని ముఖంమీద ఖచ్చితంగా అడిగేసింది.

'అవును నిజమేకదూ' అనుకున్నాడు తల పంకిస్తూ.

"అమ్మా" ఇద్దరు పిల్లలూ ఒకేసారి అరిచారు. ట్రెయిన్ కదిలింది. ఒగుర్చుకుంటూ

రఘురాం విసుగ్గాచూసి ఛీ....యింత దగ్గరగా అతుక్కుపోయినట్లు కూచుంటే ఏం బాగుంటుంది అని లేచి నుంచున్నాడు అవునుమరి భార్యకి దగ్గరగా కూర్చోవడం సిగ్గు పరాయి ఆడదాన్ని ఓరచూపులతో పులకింపజేయడానికిసిగ్గులేదు అంటే నలుగుర్లోనూదెబ్బలాడుకోవడం.

ఒక పాతికేళ్ళ ఆమె ఆ పెట్లోకే ఎక్కింది. సెంటు వాసన గుప్‌మంది. ఆ పెట్లోని వారంతా ఒక్కసారి ఊపిరి పీల్చుకున్నారు. గుమ్మం దగ్గిరనుంచున్న ఆ అమ్మాయిని చూసి రండమ్మా లోపలకు వెళ్ళండి' అంటూ పాలతప్పేలాలు తప్పించారు అక్కడివారంతాను.

రఘురాం బాబిగాణ్ణి లెట్రిన్ దగ్గిరకి తీసుకు వెళుతోంటే ఎదురౌతూ వస్తూన్న ఆ అమ్మాయి రఘురాంని తాకుతుందేమోనని రమ మనసు విలవిలలాడింది.

రఘురాం తప్పించుకు వెళుతూన్నట్లు నటించాడు కాని. ఆ అమ్మాయికి ఆ నటన అవసరం లేనట్లు తెలుస్తోంది. వేనిటీ బేగు ఊపుకుంటూ, జారిపోతున్న పమిటని, గ్రహించనట్లు, తిన్నగా వచ్చి రఘురాం చోట్లో నుంచుంది.

రమకి ఒళ్ళు రవరవలాడింది, ప్రయాణం, సరదాగా సాక్కుండా పానకంలో పుడకలాగా తయారైంది, అనుకుని. "ఆచోట్లోకి మావారు వస్తారు" అంది విసుగ్గా ముఖం చిట్లించి.

'వస్తే' అన్నట్లు ధీమాగా చూసింది ఆ అమ్మాయి. పక్కనే కూచున్న ఒక అతను లేచి మీరు ఇలా కూచోండి అని అతను బిందెలు అన్నీ తప్పించుకుని గుమ్మందగ్గర నుంచుని, స్టైయిలుగా పేంటుజేబులోంచి సిగరెట్టు పేకటు తీసి, కాల్చుకోవడంకోసం చూస్తూంటే అగ్గిపెట్టె ఇదిగో అంటూ యిచ్చి ఓ సిగరెట్టు తీసుకున్నాడు, మరియొకడు.

ఆ అమ్మాయి కేసి ఓరగా చూస్తూ, గుప్పుగుప్పుమంటూ పొగలు రింగులు రింగులుగా, గాలిలోకివదులుతున్నాడు. ఆ అమ్మాయి ఒంటిమీద పమిట చూసుకోవటంలేదు, లేక అవసరం లేదనుకుంటోందో ? తెలియలేదు రమకి. పది నిముషాల్లో ఆ పెట్లోనివారంతా. ఆడవాళ్ళు మినహా అంతా సిగరెట్లు ముట్టించారు ఆవేశంగా రైలు వేగం పుంజుకుంది. రఘురాం, బాబిగాణ్ణి తీసుకువచ్చాడు.

"మంచినీళ్ళు అంటే ఇవ్వవేం" అనిమళ్ళీ అరిచింది పాప.

"నేను ఇస్తాను ఉండు" అంటూ తూలిపోతూ, వాటర్ బేగులోంచి, గ్లాసులోపోస్తూ ఆ పక్కనే కూచున్న అమ్మాయికేసి ఓరగా చూసాడు రఘురాం.

రమ కనిపెట్టింది అరికాలిమంట నడినెత్తికెక్కింది.

ఏమిటి ? రఘురాం లాలనగా ఆ చూపులు, తనకేసి ఎప్పుడూ చూడలేదే ఈ పదేళ్ళ

కాపరంలోను. పాయి ఆడది కనిపిస్తేనే అలా చూస్తారేమో ఈ మొగవాళ్ళు. విసుగ్గాను విర్లక్ష్యంగానూ చూసింది రఘురాంకేసి. అతను అసలు రమకేసి చూస్తేగా? రమకి ఆ పరిస్థితిలో ఏం చెయ్యాలో తోచనేలేదు. ఏ ఊరు వెడుతుందో. పేరేమిటో అడుగుదాం అనుకుంది. అంతలో ఛీ దానికి ఇంపార్టెన్సు ఇచ్చినట్లు అవుతుందని ఊరుకుంది.

రఘురాం మెల్లగా ఎదురుగా ఉన్న బల్లమీద కాళీచేసుకుని కూచున్నాడు. తనతప్పు తనకి తెలుసును, రమకూచోకుండా తను కూర్చోవడం కాదు. ఆ పిల్లకేసి చూడ్డంలో ఏదో స్టేషన్ వచ్చింది. ట్రెయిన్ దగ్గరకు కూల్‌డ్రింక్సు. కాఫీ అంటూ కేకలు వినిపించాయి.



పిల్లలు ఇద్దరికీ డ్రింక్సు ఇపించి, "రమా నీకు కాఫీకదూకావలసింది" అన్నాడురఘురాం.

అవునన్నట్లు తలవూపింది. 'నాకూ ఒక కాఫీ' అంది ఆ అమ్మాయి.

'ఎవర్ని అడుగుతున్నావ్?' అన్నట్లు రమ కోపంగా చూసింది.

ఆ అమ్మాయి ఎదురూ బెదురూ లేకుండా ముసి ముసి నవ్వులు నవ్వుతోంది.

రఘురాం తనకూ రమకీ కాఫీ తీసుకున్నాడు.

## పవిత్ర రుద్రాక్ష

1 నుండి 14 ముఖములు గల పవిత్ర రుద్రాక్షలు, చందనం, తులసి, పసుపుపచ్చ మరియు గులాబీరంగుల జపమాలలు, శిలాజిత్తు, గోరోజనం, దక్షిణావర్తి శంఖము, అదృష్టమును కల్పించే శ్రేష్ఠమైన రాళ్లు లభించును. కోరినవారికి ధరలపట్టి పంపబడును. హిందీ లేక ఇంగ్లీషులో వ్రాయండి.

Shree Jagdamba Bhawan
(A.M.) Sonepat-131 001.

## సిటీ పబ్లిక్ స్కూల్
విజయవాడ-8
(ఇంగ్లీషు మీడియం)

- L.K.G. నుండి 10వ తరగతి వరకు నవీన పద్ధతిలో శిక్షణ
- స్కూల్ బస్సు, హాస్టల్ సౌకర్యము కలదు
- అడ్మిషన్లు ప్రారంభమైనవి...చాలా కొద్ది సీట్లు మాత్రమే ఉన్నవి

VAANI KRISHNA ADS



## నిద్ర

పార్టీలకి వెళ్ళినపుడు అక్కడ నిద్రపోవడం అలవాటు హిచ్‌కాక్‌కి.

ఓ పార్టీ జరుగుతూండగా సోఫాలో నిద్రపోయాడు.

ఆయన భార్య నిద్రలేపింది. "ఇంటికి వెళదాం; రండి" అంది.

"వద్దు. మనకి పార్టీ అంటే విసుగు పుట్టి వెళ్ళిపోయామనుకుంటారు. అందరికన్నా ముందు వెళ్ళడం మర్యాద కాదు" అనేసి నిద్రలోకి జారిపోయాడు హిచ్‌కాక్.

—కిషన (హైద్రాబాద్)

బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!
స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి




లోధ్ర

75 సంవత్సరములకు పైగా సుఖజీవనమునకు లోధ్ర టానిక్‌ను వాడిన స్త్రీలు ఎందరో

ఉచిత వైద్య సలహాకు ఈ క్రింద పేర్కొనబడిన విలాసమునకు ఈ కూపన్‌ను పూర్తిచేసి మీ జాబుతో పంపండి.

పేరు ______
విలాసము ______
______ PIN ______

కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్ -రాయపేట, మద్రాసు-14-
ఏజంట్లు: శీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్ విజయవాడ —సికిందరాబాద్.



## నూతన యవ్వనం పొందండి.

జీవితసుఖములేనివారు. నరముల బలహీనతధాతు బలహీనతలనుతొలగించుకొనిసర్వవిధములశక్తిని. వృద్ధిచేసికొనియవ్వనసంతోషములతోఆనందమనుభవించవచ్చును. ఇతరచికిత్సలవలనప్రయోజనముపొందకవిసుగుచెందినవారుసర్వవిధములసంపూర్ణసుఖముపొందుచున్నారు. దీర్ఘరోగములకుచర్మవ్యాధులకుసెక్స్ బలహీనతలకుజయప్రదంగాచికిత్సచేయుటలోప్రసిద్ధి. పొందినసెక్స్‌స్పెషలిస్ట్.

కవిరాజ్ డా॥ డి.హనుమంతరావు, L.I.M.S
మహంకాళీవీధి. సికింద్రాబాదు.
సంప్రదించువేళలు: ఉదయం8నుండి12వరకుమరియుపగలు3నుండి. రాత్రి7వరకుఆదివారంఉదయం8నుండి12వరకు.
సలహాఫీజు: రూ..10లు. మందులచార్జీలుప్రత్యేకం.
ప్రతినెల 4.5 తేదీల్లో విశాఖపట్టణంహోటల్‌డ్యూటీ. డాబాగార్డెన్స్‌లో క్యాంపు కలదు.

B P ADS

ఆ అమ్మాయికికూడా కాఫీ ఇప్పించాలని ఉంది. రమ చంపేస్తుంది ఇంకేమైనా ఉందా? అనుకుని, తననరదాని చంపుకుని కూచున్నాడు.

ఎలా అయినా పెళ్ళయినాక మగవాడి స్వేచ్ఛ పోతుంది. ఆడదాని అహంకారం పెరుగుతుంది. అనుకుంటూనే అటు చూసాడు. ఆ అమ్మాయి కాఫీ తాగుతోంది, డబ్బులు తను ఇవ్వాలి అనే ఆవేశంలో, ఆ కుర్రాడి చేతిలో మూడు కాఫీలకి అని మరీ ఇచ్చాడు.

ఆ అమ్మాయి ముందుగానే కాఫీకి డబ్బులు యిచ్చిందని గమనించలేదు రఘురాం.

ఆ కుర్రాడు నవ్వుకుంటూ డబ్బులు పట్టుకుపోయాడు, రమ గమనించింది. రఘురాం మట్టుకు ఏం జరగనట్లు కాఫీ బాగుందికదూ రమా? అన్నాడు. రమ కోపంగా చూస్తూ "ఏడిసినట్లు ఉంది" అంది.

గతుక్కుమన్నాడు ఆ మాటలికి రఘురాం పెర్సొనాలిటీ మళ్ళీ బయలుదేరింది.

ఇంతలోకి పక్క కార్నర్‌లోంచి ఒకామె గయ్యిమని లేచింది అరుస్తూను.

అంతా అటు చెవులు రిక్కించి విన్నారు.

"ఏందిరా? పొగరు. ఇక్కడ పెట్టుకుంటానన్నావు. సరేలే పోనీ పెటుకో అన్నాను.

పైకి వస్తానన్నావ్ పోనీలే కింద జాగా లేదు అని ఊరుకున్నాను.

ఇంకా మీద మీదకి వస్తావ్? అసలే



### పిచ్చివాడు

హైద్రాబాద్‌లో రద్దీగావున్న సిటీ బస్‌లో ఓ వ్యక్తి పిచ్చిచేష్టలు చేస్తున్నాడు. తోటిప్రయాణీకులకు ఇబ్బందిగా వుంది.

"ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తనే అనుకుంటున్నాడు.." చెప్పాడో ప్రయాణీకుడు కండక్టర్‌తో.

"వాడి సంగతి నే చూసుకుంటాలే" అన్నాడు కండక్టర్.

తిరువాత స్టాప్ దగ్గర బస్ ఆగగానే "సెక్రెటేరియట్" అని అరిచాడు కండక్టర్.

పిచ్చివాడు దిగిపోయాడు

—కృష్ణ (హైద్రాబాద్)

గుబులుగా ఉంది" అంది.

ఎవరో కొంతమంది మాత్రం గొల్లున నవ్వారు. ఓ పెదమనిషి కోప్పడ్డాడు, ఆడమనిషితోటి ఏమిటి యీ గొడవ అని.

"ఈ ఆడవాళ్ళకి నోరు ఇవ్వకుండా ఉంటే బాగుండేను, దేముడు" అన్నాడు.

పాతిపాతిక చప్పుడు లాంటి నవ్వులు రైలుబండి కూతలో మారుమ్రోగాయి.

రఘురాం వంటిపై కిందపెదిమతోనొక్కి పెట్టి మరీ వింటున్నాడు, ఓరగా పమిట సరిగా లేని అమ్మాయిని చూస్తూను. రమకి ఆమాటలు ఈ చూపులు, ఎక్కువ మంట తీసుకువచ్చాయి. ఉక్రోషం పటలేక, మగాళ్ళకి కళ్ళు యివ్వకుండా ఉంటే బాగుండును అంది.

రఘురాం ఉలిక్కిపడి నవ్వాడు గర్వపడుతూను.

ఆ అమ్మాయి అప్పుడు కొంచెం పమిట వరిగా సరుకుంది. రమ కేసిచూసి మూతితిప్పింది.

రమ కూడా మూతి తిప్పి ఊ.... అంది.

పాపా. బాబీ ఒక్కసారిగా నాన్నా మనం వెళ్ళవలసిన ఊరు ఎప్పుడు వస్తుంది అన్నారు విసుగ్గా.

సరదాగా ప్రయాణం చేస్తూంటే అలా విసుక్కోకూడదమ్మా.... అన్నాడు రఘురాం.

"సరదానా, పాడా, నేను నుంచున్నాననేనా లేదు. హాయిగా ప్రయాణం చేస్తూన్నామట. హాయి ఎవరికీ?" అంది రమ.

ఎక్కడ కూచుంటాం మరి అటు మగవాళ్ళ పక్కన కూచుంటే బాగోదు" అన్నాడు రఘురాం.

ఇంతలోనే తమ్ముడు నన్ను గిచ్చాడే అని ఏడవడం మొదలెట్టింది పాప.

"పాపా ఏమిటే? ఆ దెబ్బలాట. ఏరా, బాబీ వేలెడు వెధవ్వులేవు అక్కని కొడతావెందుకు" అని ఇదర్నీ కేక వేసి, బుట్టలోపెట్టి తీసుకువచ్చిన అరటిపళ్ళు తిండానికి ఇచ్చి. ఈ పేకముక్కలతోటి ఆడుకోండి అంది రమ.

ఏదో స్టేషన్ వచ్చింది. పాలబిందెలుతోటి చాలామంది దిగేస్తున్నారు ఇంక ఖాళీ అవుతుంది అని అంటున్న రఘురాంతో ఆ పక్కనే కూచున్న రైతు "ఎంకాళీనండీ మళ్ళీ ఈ స్టేషన్‌లో ఎక్కుతారు. ఈ స్టేటు గవర్నమెంటు బస్సులు చార్జీలు పెంచేసారు కదండీ, ఇంక ఈ రైలు ప్రయాణాలు ఇంతేనండి" అన్నాడు.

"అమ్మా ఇటిలా కూచోండి నే పక్క స్టేషన్‌లో దిగుతాను కాని" అని రమకి చోటు ఇచ్చాడు. రమ వెళ్ళి రఘురాం పక్కనవున్న ఆ కాస్త జాగాలోనూ కూచోబోయింది.

రఘురాం విసుగ్గాచూసి. ఛీ యింతదగ్గరగా అతుక్కుపోయినట్లు కూచుంటే ఏం బాగుంటుంది అని లేచి నుంచున్నాడు.

అవునుమరి భార్యత దగ్గరగా కూర్చోవడం సిగ్గు. పరాయి ఆడదాన్ని ఓరచూపులతో పలకరింపజేయడం సిగ్గులేదు. ఛీ పైకిఅంటే నలుగురిలోనూ దెబ్బలాడు కోవడంకింద వుంటుంది. అని రమే మనసు దిటవుచేసుకుని. ధైర్యంగా పిలబడాలని నిశ్చయించుకుంది. కూచోనే.



ఇంటివద్ద నేర్చుకోండి

కమర్షియల్ ఎకౌంట్స్ 8 నెలల పోస్టల్ ట్యూషన్ రుసుము నెలకు రూ. 10/- సర్టిఫికేట్ యివ్వబడును. ప్రాస్పెక్టసులు ఉచితం.


ఇంపీరియల్ ఇనిస్టిట్యూట్ (ఎ.డి.టి)

న్యూఢిల్లీ-110005








వివరాలకు: వాసవి సేల్సు కార్పోరేషన్, గుంతకల్—515801

తెలుగులో అపురూపమైన
అంబడిపూడి పుస్తకాలు
అద్భుతాలను సాధించండి
విజయవంతంగా జీవించండి

మోహినీ శక్తి
చేతబడులు, పెట్టుడు
మందులు, వశీకరణం, ఆకర్షణ,
శక్తి, క్షుద్రశక్తి, దెయ్యాలు,
భూతాల రహస్యాలు రూ. 10/-

తాంత్రిక శక్తి - రూ. 10/-
ఆనందయోగం - రూ. 10/-

ఇతరుల ప్రయోగాన్ని ఎదుర్కోడానికి
అద్భుతశక్తులు సాధించడం, ముసలి
తనం రాకుండా మహర్షులు, యోగులు
అనుసరించిన యోగ రహస్యాలు!

కోరికలు తీరడానికి
మూడు మంత్రాలు - రూ. 4/-
హిప్నాటిజం రూ. 5/-
హిప్నాటిజం ప్రయోగం రూ. 10/-

హిప్నాటిజం సాధన - సమ్మోహన
శక్తి ప్రయోగ రహస్యాలు.
స్వంతంగా ప్రయోగించే విధానం

సంకల్పబలం-1 వ భాగం 5/- రూ
సంకల్పబలం-2 వ భాగం 10/- రూ
మీరూ మీ శక్తి — 10/- రూ
మానసిక శక్తుల సాధన, అద్భుత
చిత్ర విచిత్ర ప్రయోగాలు
పిరమిడ్స్ శక్తి - రూ. 10/-
గుండీ, బల్ల, ఇల్లు, పిరమిడ్
ఆకారంలో చేసుకొని హాయిగా,
సంతోషంగా వుండే శక్తి రహస్యం.
జెన్ విద్య - వెల 10/- రూ
ఐ చింగ్ - వెల 10/- రూ
టిబెట్, చైనా తాంత్రిక సాధనలు-
రహస్యాలు. రూ 110/- పంపినవారికి
పుస్తకాలు రిజిస్టర్డు పోస్టులో
పంపుతాము ముందుగా డబ్బు
పంపాలి! వి.పి.పి. పద్ధతి లేదు

జలజ ప్రచురణలు, విజయవాడ-3

రఘురాం నిలబడ్డం చూసి "సారీ మీరు ఇలా కూర్చోండి" అంటూ ఆ పెంటువానస లేచి నుంచోబోయింది.

రఘురాం ఆమె ఔదార్యం చూసేటప్పటికి మనసు పరవశించిపోయింది. ఏదో మహా సామ్రాజ్యాన్ని జయించినట్లు తను గుర్రంమీద కూచుని గాలిలో స్వారీ చేస్తున్నట్లు అనుభూతి పొంది "అహా ఈ ప్రయాణం ఎంత బాగుంది ఇలా, ఇలా అంటూ పులకించిపోతూ ఆమెకు సమాధానం చెప్పడం మరచిపోయాడు తనని తను అభినందించుకుంటూను.

రమకి ఈ సన్నివేశం చూస్తే ఒంటికి ముళ్ళు కంపగుచ్చుకున్నట్లు అయి గుడ్లు ఉరిమిచూసింది ఆ పెంటువానసకేసి. వెంటనే దిగులుగా కూచుండిపోయింది పెంటువానస.

ఛీ ఛీ ఈ మగవాళ్ళకి సిగ్గులేదు. పగలా డివి చూసేటప్పటికి పక్కన భార్య వుందని కూడా మరచిపోతారు. అందుకే తనకి అనిపిస్తుంటుంది. ఈ మగవాళ్ళని పెళ్ళిచేసుకో కూడదు అని. ప్రబోధంచేదాం ప్రతిజ్ఞచేద్దాం అని, లేడీసు కొన్ని రెన్ను పెడదాం అనిపించింది. ఆవేశంగా ఆలోచిస్తూ ముందు చెల్లాయి పెళ్ళి కాకుండా ఆపుచేయించాలి అని గట్టిగా కుడి చేతి గుప్పెడి బిగించి పైకిఎత్తి చూపుతూ అరిచేసింది రమ.

రఘురాం ఆకేకలకు త్రుళ్ళిపడి "ఏం జరిగిందీ నీకు అలా అరుస్తున్నావ్" అని భయంగా రమని పట్టుకుని కుదుపుతూ అడిగాడు.

పాపా, బాబీ పేకముక్కలు పంచుకోవడం కుదరక దెబ్బలాడుకుంటూ వాళ్ళూ అరిచారు.

"వెధవల్లారా! ఏమిటి గొడవ" అంటూ కోపంగా చెయ్యెత్తి కొట్టబోతున్నట్లు చూపించి మరీ అడిగాడు.

పాప బిక్కమొఖం పెడుతూ "చూడు నాన్నా, బొమ్మలన్నీ తనకే కావాలట. పిచ్చిముక్కలన్నీ నాకు వదేస్తున్నాడు" అంటూ చెప్పింది.

"ఏరా బాబీ బొమ్మలూ, ముక్కలూ సమానంగా పంచుకోవాలని తెలియదూ!" అని అడిగాడు రఘురాం.

రమకి రఘురాం మాటనచ్చలేదు. పెళ్ళి చేసుకున్నాం కష్టసుఖాలు భార్యతో సమానంగా పంచుకోవాలి ఆమెని నొప్పించకూడదు అని ఇప్పటికి తనకు తెలియదుకాని వాడికి ఏదో పెద్ద న్యాయం చెప్పబోతున్నారు. ఊ....... అవునూ, బాబిగాడూ మగాడేగా తనమాట నెగ్గాలి. అని ఇప్పటినుంచి పట్టుదల. బొమ్మలు



బాలల దినం

ఆరోజు నెహ్రూగారి పుట్టినరోజు బాలల దినం కూడా. బడిపిల్లల విన్యాసాలు చూడటానికి నెహ్రూగారు ఢిల్లీలోని పెద్ద మైదానానికి వెళ్ళారు.

ఆ పిల్లలందర్నీ చూసి "మైగాడ్ ఇంత మంది పిల్లలా" ఆశ్చర్యంగా అన్నారు నెహ్రూగారు.

"అవును.... చిన్నపిల్లల దినం సెలబ్రేట్ చెయ్యడానికి కొన్ని సంవత్సరాలుగా తల్లిదండ్రులు కష్టపడుతున్నారు" చమత్కరించారు ప్రక్కనే వున్న లాల్ బహదూర్ శాస్త్రి

-కిషన (హైద్రాబాద్)

అన్నీ వీడికి కావాలి. రేపు పెద్దఅయినాక చూసిన అమ్మాయిలు అందరూ కావాలంటే! ఒక్కసారి ఉక్కపోతగా అనిపించింది. ఈ గొడవలో ట్రైన్ ఆగిపోయిందని కూడా తెలియలేదు.

కొంతమంది కుర్రాళ్ళు ట్రైన్ దిగి ట్రైన్ ఎందుకు ఆగిందో చెప్పుకుంటున్నారు. జీటీ వెడితేకాని వెళ్ళదురా ఈ ట్రైన్ అని అంటున్నారు. ఆమాటలువిన్న రమకి ఉక్కపోత మరీ ఎక్కువైంది. నాలుగుగంటలు దాటినా ఎండవేడి తగ్గలేదు. చైత్రమాసంలోనే ఇంత ఎండలు. రేపు పెళ్ళి నాలుగురోజులూ ఎలాగో. పట్టుచీరలు అన్నీ తెచ్చుకుంది గంట గంటకీ చీరలు మార్చికట్టుకోవాలి. తనని చూసి పెళ్ళికి వచ్చినవారంతా ఎవరీ చక్కనిచుక్క అని అడగాలి. ఇద్దరు పిల్లల తల్లిఅయినా ఇంకా ఎంత చక్కదనం అంటూ ముక్కున వేలువేసుకోవాలి. ఏమిటో ఎవరేనా మెచ్చుకుంటారుకాని రఘురాంమట్టుకిలా తనని. ఆఫరవాలేదు బాగానే ఉంటావు నీకంటే అందగత్తెలు లేరంటావా! అన్నట్లు మాట్లాడుతాడు.

తనకు ఆమాటకు వళ్ళుమండి ఒకటిరెండు సార్లు అందికూడాను. మీకంటే తెలివైనవాడు లేడనే మిమ్మల్ని పెళ్ళిచేసుకున్నాను. దేవుడు మనిద్దరికి జతకూర్చివదిలాడు. బుద్ధిగావుందాం అని మాటవరసకి ఏదో అన్నానే బాబూ! అని



### ప్రయోగం

జోగారావుకి జోకులు రాయడం అల వాటు.

"నేను జోకుల్లో ఓ సరికొత్త ప్రయోగం చెయ్యాలనుకుంటున్నానోయ్...." అన్నాడు స్నేహితుడు సుభాష్‌తో.

"ఏమిటది," అడిగాడు సుభాష్.

"ఒక సుదీర్ఘమైన జోకును సీరియల్‌గా వెలువరించాలనుకుంటున్నాను" అన్నాడు జోగారావు.

–పి. వాసుదేవరావు (ఖమ్మం)

తప్పించుకుంటారు. నాతో వాదనకి వస్తే నెగ్గ మనో లేక తన అవసరానికి ఆదుకోసనో.

రఘురాంకి కొంచెం అనుమానం వచ్చిం. రమకి కోపం వచ్చిందని. అందుకే మల్లెపూలు కొనుక్కొన్నాడు జేబులో డబ్బులు తీస్తూ.

పాపం రెండంకవి ఆ సెంటు అమ్మాయికి కూడా కొనాలనేమోనని భయమేసి.

"వద్దులెండి సంబడం" అన్నట్లుచూసింది రమ మూతి తిప్పుతూను.

మల్లెపూలమీద ఎందుకు కోపం. అవేం చేసాయి నిన్ను అన్నాడు. అందంగా కళ్ళు తిప్పుతూ చిరునవ్వు చిందిస్తూ జోగ్గా మాటాడానుకదా అన్నట్లు గర్వంగా చూసాడు రముకేసి. ఆతర్వాతే సెంటువాసన కసీను. ఎక్కడినుంచో నీ చూపులో నా విరజాజి వాన పాట వినిపిస్తోంది. మాటలతో మరిపిద్దాం అనుకుంటున్నారు. తెలివి తనకే వుందనుకుంటున్నారు. ఇంటికివెళ్ళాక నిలదీసిఅడిగితే ఏం సమాధానం చెప్తుతారో చూస్తాను.

నువ్వు పొరబడ్డావు నన్ను అపార్థంచేసుకున్నావే అంటూ తప్పించుకుంటారు.

అలాచేశారో విడాకులుఇచ్చేస్తాను అని ఖచ్చితంగాచెప్పేసి నేను రాను మాపుట్టింటిలోనే ఉండిపోతాను అనిచెప్పి.......ఈసారి అటోఇటో తేలిపోవాలి అని గట్టిగా నిర్ణయం చేసుకుంది రమ.

రఘురాంకి రమ ముఖంలోకిచూస్తే చిరాకొచ్చింది. ఎప్పుడు దొంగనువట్టే పి.బి. డిలా వుంటుంది. ఓ సినిమాకెళ్ళినా ? పార్కుకువెళ్లినా ఇంతే. అందమైన వస్తువుకేసి చూస్తేనే తప్పా.........ఏమిటో అనుకుంటూ అక్కడినుంచి వెళ్ళిపోయాడు.


ఆలోచనలోంచి తేరుకొని పక్కన రఘురాం వున్నాడనుకొని చూసింది. లేదు. ట్రైన్ కూసింది. కదిలింది. రఘురాం రాలేదు. రమ కంగారుకంటే పాపా, బాబీ ఎక్కువ కంగారు పడ్డారు. అంతకంటే ఆ సెంటువాసన కంగారు పడింది. ఉండబట్టలేక అడిగేసిందికూడాను. రమకి ఒళ్ళుమండిపోయింది.


నీమూలాన్నే ఇంతకథ జరిగింది తూర్పు ఖా ? అందామనుకుని దాన్ని ఈసడింపుగా చూసింది.

ఆ అమ్మాయి గతుక్కుమంది.

రమ పిలల్ని ఇదర్నీ సముదాయించింది పక్కపెట్టో ఎక్కివుంటారు అని వెంటనే ఒక ఆలోచనవచ్చింది.

ఇంతకంటే అందమైన అమ్మాయి కనిపించిందేమో భయంతో వెన్నులోంచి జివ్వుమన్నాయి నరాలన్నీ తనేదో వోడిపోయింది. మనసు దిగులుగా అయిపోయింది. చెల్లాయికి పెళ్ళవుతుంది అదీ నాలాగే ఇలాంటి ఇబ్బందులతో బాధపడుతుంది. పైకి ఎవరికీ చెప్పు



కునేందుకులేదు. అందుకే వెళ్ళగానే నాన్నతో చెప్పి ఈ పెళ్ళి ఆపుచేయించాలి. పోనీ ఆపు చేయిస్తాను. అప్పుడు చెల్లాయి పెళ్ళికాక ఈ శూర్పణఖలా పమిట జారవిడుస్తూ తయారైతే అదో అప్రతిష్ఠ.

అందుకు పెళ్ళి ఆపుచేయవద్దుబాబూ అనుకుంది రమ.

ఏమిటి రెండు స్టేషన్లలో బండిఆగినా రాలేదేమిటి అని భయపడింది.

పాప, బాబీ "నాన్న ఏరీ రాలేదేం" అని ఏడుస్తున్నారు.

వస్తారమ్మా అని పైకిఅన్నా తన మనస్సు కంగారుపడ్డం మొదలెట్టింది. కోపంవచ్చి అటు వెళ్ళే ట్రైన్ ఎక్కి ఇంటికివెళ్ళి పోలేదుకదా ?

ఏమో కోపంలో మనిషి ఏంచేసినా చెయ్యవచ్చు. తను విడాకులు ఇమ్మని అనుకోలేదూ అలాగే అతను ఇంటికి వెళ్ళిపోయివుంటాడు. ఏమైనా తను ఇంతిదైనా కూడదు చదువుకున్న చదువూ తెలివి కొంచంకూడా ఉపయోగించుకోలేక ఏదో ఈర్ష్య తనని ఆవరించింది.

అమ్మ చూడవే తమ్ముడికి నామీద కోపం. పేకముక్కలు మజ్జిలోకి చింపేసాడూ !" అని ఏడవడం మొదలెట్టింది.

రమని ఏదో వైరాగ్యం ఆవరించేసింది. చిరిగిన పేకముక్కలు చేతిలోకి తీసుకుంటూ "అయ్యో ఇవి మళ్ళీఅతకవుగా కోపంలోఏపనీ చేయకూడదురా" అనిఅంటూ నేకళ్ళ నీళ్ళు పెట్టుకుని తను రఘురాంకి విడాకులిస్తే తన కాపురం కూడా ఇలాగే అతకదు. ఈ అరగంట ఆయన కనిపించకపోతేనే తన మనసు ఇలా కంగారైందే. ఏడుస్తున్న పిల్లల్ని సముదాయించలేకపోతుందే. అలాంటిది రఘురాం లేకుండా తను బ్రతకగలదా ! అని ఆశగాచూసింది ట్రైన్ ఏదో స్టేషన్‌లో ఆగుతోంటే. రఘురాం ఇప్పుడేనా వస్తాడేమోనని. అయినా రాలేదు. కాని ఆ సెంటువాసన దిగిపోయింది.

హమ్మయ్య నామనసు ఇప్పుడు తేలికపడింది అనుకుంది.

ట్రైన్ మళ్ళీ కదిలింది. రఘురాం రాలేదు. రమ మనసు దిగులుగా క్రుంగింది. విరక్తిగా చూస్తోంది పంటపొలాలకేసి. పాపా, బాబీ నాన్న ఏరే అని గట్టిగానే నేరస్తుల్ని విలదీసి అడిగినట్లుఅయి ఉలిక్కిపడింది. పిల్లల్ని ఇదర్నీ దింపి దగరగా కూర్చోపెట్టుకుని గుండెలకి హత్తుకుంది.



## సెలవు

"ఏరా వెంకన్నా ! ఆ డాక్టరుగారింట్లో పనెందుకు మానేశావు ?" అడిగాడు గోపన్న.

"తలనొప్పి, దగ్గు, జ్వరం అన్నా కూడా సెలవివ్వడంలేదు. మందే ఇస్తున్నాడు." అన్నాడు వెంకన్న.

ఆర్. శ్రీనివాస్ (హైద్రాబాద్)


మీకు బేబి/బాబు కావాలా



స్త్రీసంజీవి నెం 2
సంతాననిధి

ఆపరేషన్, ఇతర వెదకీ చికిత్సలతో నిరాశ చెందిన సోదరీమణులు అనేకులు మా సలహాలచే సంతానవతులయి ఇచ్చిన యోగశిక్షాపత్రములు గలవు. స్త్రీ పురుష వంధ్యాత్వ వివరణ విపులము. ఉచిత వివరములకు:

శ్రీ నాగార్జున మూలిక కుటీరం,

రామాలయంవీధి, తెనాలి—2. | 2వ లైను కేదారేశ్వరపేట విజయవాడ—

తెల్ల వెంట్రుకలు

డై అవసరంలేదు. మా ఆయుర్వేద చికిత్స (ఆయిల్) వల్ల తెల్లవెంట్రుకలు మామూలు నలుపుతో నికిమారిస్థిరంగావుంటాయి. మెదడును చల్లపరచి, జ్ఞాపకశక్తిని వృద్ధిచేస్తుంది. మెదడుతో పనిచేసే వారికివరప్రసాదిని. పూర్తికోర్సు చికిత్సకు ధర రు. 30/- పోస్టేజి, పాకింగ్ అదనం.

తెల్ల మచ్చలు

మాచికిత్స ప్రారంభించినవెంటనే మచ్చల రంగులో మార్పు కల్పిస్తుంది. మా చికిత్సను పొంది అది ఎలా పనిచేస్తుందో ప్రయత్నించండి. పూర్తి జబ్బు పూర్తి వివరాలు వ్రాసి ఉచితమందు పాకెట్ పొందండి.

ప్రైవేట్ జబ్బు

స్వప్న స్ఖలనం, ఉన్నటువుండి అరచుట శుక్లనష్టం దురలవాట్ల వల్ల కలిగే ప్రమాదకర వ్యాధులలో బాధపడుతున్నారా ? విజయవంతంగా చికిత్సకు పూర్తి వివరాలు పంపండి.

SHYAM AYURVED BHAVAN (5)
P.O. Katri Sarai (Gaya) 805 105

ప్రఖ్యాతి చెందిన!
ఖటావ్ మిల్లు వారి
★ 100% పాలియెస్టర్ చీరలు
★ ఫుల్‌వాయిల్, హాఫ్‌వాయిల్ చీరలు
★ షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
★ డ్రస్ మెటీరియల్సు, 2x2 రూబియాలాన్సు
★ స్కూలు యూనిఫారంలు... వగైరాలకు
విజయ షోరూమ్
ప్రత్యేక ఖటావ్ మిల్లు వస్త్రముల షోరూమ్
J.D. హాస్పటల్ రోడ్డు,
గవర్నరుపేట ......... విజయవాడ-2.



నరముల బలహీనత, ధాతుదౌర్బల్యము, సెక్స్ నష్టము, సుఖదాంపత్య జీవితమునకు ఉత్తమ చికిత్స, సుఖవ్యాధులు, చర్మవ్యాధులు మొదలగు దీర్ఘ వ్యాధులకు సంప్రదించండి.

అనుభవముగల ఆయుర్వేద వైద్యులు

Dr. B. H. HANUMANTHA RAO
(Govt. Regd.)

ప్రతినెలా ఖమ్మం హోటల్ మయూరి (శేష్‌మహల్ లాడ్జి)లో 23, 24, 25 తేదీలలోనూ నెల్లూరు అజంతా లాడ్జి ట్రంకురోడ్‌లో 3, 4, 5, 6 తేదీలలో క్యాంపు కలదు. సంప్రదించండి.

ఆశా క్లినిక్

విజయాటాకీసువద్ద విజయవాడ-2.

రఘురాం గొంతువినిపించింది రమకి. గుండెల్లో కోటి వీణలు మ్రోగాయి.

"రమా చూసావా ఇతను నా ఫ్రెండు శివా కొచ్చిన్‌లో వర్కు చేస్తున్నాడు. మనపెళ్ళికి వచ్చాడు నీకు గుర్తుందా ?" అన్నాడు.

"నమస్కారమండీ" అంటూ లేచినుంచుంది రమ.

"పాపా, బాబీ అంకులుకి నమస్తే చెప్పండి" అంది రమ.

"మీరు ఇంతవరకూ రాకపోతే కంగారుపడ్డానండీ" అంది రమ గోముగా చూస్తూ.

"చూసావుగా ఇదీవరస పట్టిపిరికిది అనుకో ప్రతిదానికీ కంగారు పడిపోతుంది" అన్నాడు నవ్వుతూ రఘురాం.

రమ ఊరుకోండీ మన గుట్టుమటు అన్నీ చెప్పేస్తారేమిటి ఎవరికేనా?' అంది వచ్చేనవ్వుని ఆపుకుంటూ.

"ఇంతకీ మీరెంత వరకు వెడుతున్నారు" అందిరమ భర్తస్నేహితుణ్ణి ఉద్దేశించి.

"వీడా, అన్నట్టు మనం వెడుతున్న పెళ్ళికే మగపెళ్ళివారితరపున వస్తున్నాడు" అన్నాడు రఘురాం.

"ఏరోయ్ ఇంక ఆడపెళ్ళివారి తరపుననే నేను వండినవన్నీ వేడివేడిగా ఆరగించవచ్చును ఏమిండీ అక్కయ్యగారూ ?" అన్నాడు శివా.

"నేనుమాత్రం మగపెళ్ళివారితోనే వుంటాను లేకుంటే కళ్ళతో వేటాడేస్తుంది నన్ను మీ చెల్లాయి" అన్నాడు రఘురాం.

శివాకి మరో అర్థం వచ్చి "నువ్వు అదృష్టవంతుడివిరా. అనుకూలవతిఅయిన భార్య దొరికింది" అన్నాడు.

అంతేనంటావా రమా అన్నాడువ్యంగ్యంగా రఘురాం.

రమ మూతివయ్యారంగా తిప్పుతూ వచ్చే నవ్వుని ఆపుకుంది.

"ఈప్రయాణం బాగుంది నాన్నా" అన్నారు పిల్లలు ఇద్దరూనూ పళ్ళు అరగిస్తూ.

చాలాబాగుంది జీవన ప్రయాణం అనుకున్నారు రఘురాం, రమ. ❋


# కేంద్రీయ సుంకపు డ్యూటీలు

- తయారు చేయబడిన వస్తువులపైన విధించబడతాయని,
- నిత్యావసర వస్తువులపై తక్కువగాను, విలాస, కొంత విలాసమైన వస్తువులపై ఎక్కువగాను విధించబడతాయని,
- చిన్న పరిశ్రమల రంగమునకు రక్షణ కల్పించుటకు వితరణలు ఇవ్వబడతాయని,
- కేంద్ర ప్రభుత్వ ఆదాయములో 50 శాతముకంటె ఎక్కువ కలిగివున్నాయని, మరియు
- ఇవి 1980-81లో 6,500 కోట్ల రూపాయలను అధిగమించాయనీ మీకు తెలుసా?

## జ్ఞాపకముంచుకోండి

ఈ విధముగా పోగుచేయబడిన డబ్బు జాతీయ నిర్మాణమునకు వినియోగించబడుతుంది.

కేంద్రీయ సుంకపు డ్యూటీ కేవలము ఒక పన్ను మాత్రము కాదు.

ఇది దేశాభివృద్ధికి మీ సహాయము.

ఈ సుంకమును తప్పించుకొనేవారి సామానులను, వాటిని తయారు చేయుటకు ఉపయోగించిన యంత్రములను జప్తిచేయుట, పెనాల్టీ విధించబడుటయేగాక వారికి 7 సంవత్సరముల వరకు జైలుశిక్షకూడా పడుతుంది.

జారీ చేసినవారు :

డైరక్టరేట్ ఆఫ్ పబ్లికేషన్స్
కస్టమ్స్ అండ్ జనరల్
కస్టమ్స్ అండ్ సెంట్రల్ ఎక్సైజ్,
సెంట్రల్ రెవిన్యూ బిల్డింగ్,
న్యూఢిల్లీ.

davp 81/206